మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
- సక్రమంగా పౌష్టికాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



అంగన్వాడి కేంద్రంలోని గుడ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

**చిన్నచింతకుంట, జూలై 29 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు మంగళవారం కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గ్రామంలో 56 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు.ఎన్ని చదరపు అడుగులలో ఇంటిని నిర్మిస్తున్నారు. ఇంటి నిర్మాణంకు ఎంత ఖర్చు అవుతుందని అడిగారు. మేస్త్రీకి ఎంత చెల్లిస్తున్నారు. ఇసుక సరఫరాకు ట్రాక్టర్, లేబర్‌కు ఎంత చెల్లిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్‌లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన – మిగతా4లో..

# లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం



రేషన్‌కార్డులను అందజేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

**నారాయణపేట, జూలై29 ప్రభాతవార్త:**నారాయణపేట పట్టణ కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో 1830 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి నారాయణపేట శాసనసభ్యులు డా. చిట్టెం పర్ణిక రెడ్డి హాజరై లబ్ధిదారులకు స్వయంగా కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయమైన రేషన్ హక్కు 450 కోట్ల ఎత్తిపోతల పథకంతో పచ్చగా మారుతున్న మక్తల్, నారాయణపేట ప్రాంతాలకు న్యాయం చేస్తామని ప్రతి అర్హత గల కుటుంబానికి న్యాయమైన రేషన్ సదుపాయం అందించడమే ప్రభుత్వ ధ్యేయం అందుకే రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోంది. గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం జరిగింది. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అందరికీ న్యాయమైన విధంగా కార్డులు మంజూరు చేస్తోంది. అలాగే, మంత్రి మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రస్తావిస్తూ ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ..450 కోట్లు వెచ్చిస్తోంది. దీనివల్ల వేల ఎకరాల భూములు సాగునీటి క్రిందకు వచ్చి పచ్చని పంటలతో సస్యశ్యామలం అవుతాయి అని వివరించారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

- వనమహోత్సవం లక్ష్యం సాధించాలి
- సమీక్షలో కలెక్టర్ విజయేంద్ర బోయి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై29,ప్రభాతవార్త:** భూసేకరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోనిమినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ కెనాల్, మహాత్మ గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, రైల్వే డబుల్ లైన్ ప్రాజెక్ట్‌ల కొరకు భూసేకరణ సేకరించేందుకు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని, ఎక్కడ ఎంతభూమి భూసేకరణ చేయాలి,ఎంత భూసేకరణ – మిగతా4లో..

# మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలి



ఉత్పత్తును తిలకిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేటప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో శీలాగార్డెన్‌లో ఏర్పాటుచేసిన మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన ఉత్పత్తుల అమ్మకాల ప్రదర్శన మంగళవారం నిర్వహించగా జిల్లాకలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమంలోభాగంగా ఈనెల29 నుండి ఆగస్టు 2వరకు నిర్వహించే మహిళాసంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల జిల్లాస్థాయి ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా వారు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారి మొగులప్ప మాట్లాడుతూ కుటుంబాలతో కలిసి సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీఎం అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

- మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు
- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- విజయవంతంగా ఉపాధి ఆధారిత పథకాలు
- జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి, రేషన్ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**మల్దకల్ జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తుందని, ఇట్టి అవకాశాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని, అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి, రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, వారి సాధికారత కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మల్దకల్ మండలంలో ప్రస్తుతం 600 పైగా మహిళా సంఘాలు క్రియాశీలంగా పనిచేస్తుండగా, వాటిలో 8000 మందికిపైగా మహిళలు సభ్యులుగా ఉన్నారని, ఇంకా అనేక మంది మహిళలు ఈ సంఘాల్లో చేరాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలు, వడ్ల కొనుగోలు కేంద్రాలు,యూనిఫామ్‌ల తయారీ వంటి ఉపాధి ఆధారిత పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. మల్దకల్ మండలంలోని మహిళా సంఘాలకు గత ఏడాది రూ.26 కోట్లు రుణంగా మంజూరు చేయగా, ఈ ఏడాది రూ.72 లక్షల వడ్డీ మాఫీ కల్పించబడిందని తెలిపారు. యూనిఫామ్ స్టిచింగ్ కోసం మహిళా సంఘాలకు రూ.4, 36,000 మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు రూ.15.80 కోట్ల ఎంటర్‌ప్రైజ్ గ్రౌండింగ్ అమౌంట్ ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.మహిళల కోసం పెట్రోల్ బంక్,రూ.3 కోట్ల వ్యయంతో 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.ఈ పథకాలు మహిళలు ఆదాయాన్ని పెంచుకుని ఆర్థికంగా ఎదగేలా దోహదపడతాయని అన్నారు. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మల్దకల్ మండలానికి 900 పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతోందని, దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖలు కృషి చేస్తున్నాయని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నదని, ఈ లబ్ధిని బాధ్యతగా వినియోగించుకోవాలని, దీన్ని బ్లాక్ మార్కెట్‌కు మళ్లించవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటూ అమలు చేస్తోందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు పెట్రోల్ బంకులు,సౌర విద్యుత్ ప్లాంట్లు వంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను – మిగతా4లో..

# గోప్లాపూర్ వద్ద ఉద్రిక్తత

- తమ భూములకు నష్టపరిహారం ఇవ్వాలని రైతుల డిమాండ్
- సర్వేకొచ్చిన ఆర్అండ్‌బి అధికారులతో వాగ్వాదం



ఆర్అండ్‌బి అధికారులతో వాగ్వాదానికి దిగిన రైతులు

**భూత్పూర్,జూలై 29,ప్రభాతవార్త :** రోడ్డు విస్తరణలో తమ భూముకు నష్టపరిహారం చెల్లించనిదే రోడ్డు పనులు జరుగనివ్వమని భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు గోప్లాపూర్ వద్ద ఆర్ అండ్‌బి రోడ్డుకిరువైపుల పొలాల్ని కల్గి ఉన్న దాదాపు 16మంది రైతులు మంగళవారం బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టేందుకు కొలతలకు వచ్చిన ఆర్ఆండ్‌బి డీఈ సంధ్య,జెఈ రాజేశ్‌లను పట్టాదారులైన గోప్లాపూర్ రైతులు అడ్డుకున్నారు.భూత్పూర్–నాగర్‌కర్నూల్ రోడ్‌లో భూత్పూర్–గోప్లాపూర్‌ల మధ్య ఉన్న 2.8కిలోమీటర్ల దూరం గల రోడ్డు నిర్మాణానికి దాదాపుగా రు.3కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందులో కిలో మీటరు రోడ్డు మాత్రం మరీ అధ్వాన్న స్థితికి చేరుకుంది.బస్సులు,ద్విచక్రవాహనాలు,పాదచారులు,సైక్లిలిస్టులు వెళ్లలేని దుస్థితికి చేరుకుంది.విషయాన్ని గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2015లో 66ఫీట్ల రోడ్డు ఉందని క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా తప్పుడు సమాచారం ఇచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.అయితే ఆర్అండ్‌బి రోడ్డుకిరువైపుల ఉన్న భూయజమానులైన పట్టాదారులు కొందరు తమ భూముల్ని కోల్పోతున్నామని,పనులు నిలిపివేయాలని ఎనిమిదేళ్ల క్రితం కోర్టు ద్వారా స్టే తెచ్చారు.దీంతో రోడ్డు నిర్మాణ పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.అయితే ప్రభుత్వం మారింది.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల పునరుద్ధరణ,నూతన బీటీ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడుతుండడంతో గోప్లాపూర్ రోడ్డు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.ఏడేళ్ల తర్వాత మళ్లీ తాజాగా – మిగతా4లో..

# కోస్గి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్



కళాశాల విద్యార్థులతో మాట్లాతున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** కోస్గి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న ఇంజనీరింగ్ కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ, అడ్మినిస్ట్రేషన్ గురించి ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కళాశాల స్టాఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు ఇంజనీరింగ్ కళాశాల తరగతులు కూడా కొనసాగుతుండడంతో తరగతి గదుల కొరత ఉందని, అలాగే పూర్తి స్థాయిలో ఫ్యాకల్టీ లేదని ప్రిన్సిపల్ శ్రీనివాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం కొనసాగుతుండగా, మరి కొన్ని రోజులలో రెండో సంవత్సరం తరగతులు కూడా ప్రారంభం కానుండటంతో అదనంగా ఎన్ని గదులు అవసరం అవుతాయని, ల్యాబ్‌లు,కంప్యూటర్లు – మిగతా4లో..

# ముంపు బాధితుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

- పునరావాస కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభం
- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి , ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**వనపర్తి, జూలై 29 ప్రభాతవార్త :** కానాయపల్లి ముంపు బాధితుల సమస్యలు త్వరలో పరిష్కరించి గ్రామ తరలింపు చేపడతాం నిర్వాసితులకు న్యాయం చేసిం శంకర సముద్రం కుడి కాలువ నుండి 12 గ్రామాల 8వేల ఎకరాలకు సాగు నీరు సకల సదుపాయాలతో విశాలంగా రూ. 43.5 లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభోత్సవం చేసిన దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా, అన్ని సౌకర్యాలతో విశాలంగా కానాయపల్లి పునరావాస కేంద్రం మండల ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కానాయపల్లి పునరావాస కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా పునరావాస కేంద్రంలో వడ్డెర కమిటీ హాలు, యాదవ కమిటి హాలు, హమాలి కమిటీ హాలు ఒక్కోటి రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న భవనాలకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంతో పాటు కెనాల్ పనులు సైతం పూర్తి అయినప్పటికీ 10 సంవత్సరాల్లో కానాయపల్లి గ్రామ నిర్వాసితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు, ప్రాజెక్టు ద్వారా సాగు నీరు ఇవ్వలేక పోయారని గత పాలకులను విమర్శించారు. తాను ఎన్నికల సందర్భంగా గెలిచాక నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు ముందుగా నేడు సకల సౌకర్యాలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామం నుండి పాఠశాల దూరం అయినందున కానయపల్లి గ్రామం తరలించే వరకు విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానాయపల్లి పాఠశాలను జిల్లాలోనే ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దడం జరుగుతుందని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా త్వరలోనే కానాయపల్లి నిర్వాసితులకు ప్లాట్లు ఇచ్చి వారికి రావాల్సిన నష్ట పరిహారం సైతం ఇప్పించి ప్రస్తుతం ఉన్న స్థలం నుండి గ్రామాన్ని పునరావాస కేంద్రానికి తరలించడం జరుగుతోందన్నారు. శంకర్ సముద్రం ప్రాజెక్టు నుండి కుడి కాలువ ద్వార 12 గ్రామాల్లోని 8 వేల ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ శిథిలావస్తలో ఉన్న కానాయపల్లి – మిగతా4లో..

# ఇంత నిర్లక్ష్యమా !

- గురుకుల విద్యార్థినులకు గంట లేటుగా భోజనం...
- విషయం తెలువకుండా గేటుకు తాళం వేసిన సిబ్బంది
- హుటాహుటిన పాఠశాలకు చేరుకున్న తహసీల్దార్ సైదులు... ఆలస్యమైంది నిజమే..



విద్యార్థినులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సైదులు

**అచ్చంపేట, జూలై 29 ప్రభాతవార్త:**విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బృహత్తరమైన బాధ్యత కలిగిన ఉపాధ్యాయులే విద్యార్థినీల పట్ల నిర్లక్ష్యం వహించి కడుపు మాడుస్తున్నరు. గురుకులాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించి, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే.... మా పిల్లలా... మాకేం పట్టింపు అనుకున్నారో... ఎప్పుడు పెట్టిన తింటారులే.... ఎవరికి తెలిసేది ఉంది.... మేము చెప్పిందే వేదం అనుకున్నారేమో కానీ విద్యార్థినీలకు పెట్టాల్సిన మధ్యాహ్న భోజనం సమయానికి కాకుండా గంటకు పైగా లేటుగా పెట్టడం వలన చిన్నారులు ఆకలికి తట్టుకోలేక అలమటించారు. గురుకులాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థిని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో సమావేశం నిర్వహించిన రోజే క్యాంపు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మహాత్మజ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కడుపు మార్చిన సంఘటన చోటుచేసుకుంది. ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామానికి చెందిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినీలు ప్రతిరోజు మధ్యాహ్నం 1.15 నిమిషాలకు భోజనం చేయాల్సి ఉండగా మంగళవారం మాత్రం భోజనం ఏర్పాటు చేయడం ఆలస్యం కావడంతో గంటకు పైగా విద్యార్థినీలు ఆకలితో వేచి చూస్తూ భోజనం చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. ఈ విషయం బయటకు తెలువకుండా పాఠశాల గేటుకు తాళం వేసి మీడియాను కూడా లోపలికి అనుమతించకుండా జాగ్రత్తలు పడ్డారు. విద్యార్థులు భోజనం చేయడంలో ఆలస్యమైన విషయం తెలుసుకున్న అచ్చంపేట తహసీల్దార్ సైదులు హుటావుటిన గురుకుల పాఠశాల వద్దకు చేరుకొని జరిగిన పరిస్థితిని పర్యవేక్షించి పాఠశాల ఉపాధ్యాయులతో ఆరా తీశారు. విద్యార్థులను పలకరించేందుకు వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థినీలు భోజనం చేయకుండా ముందే ఉపాధ్యాయులు ఎలా భోజనం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆలస్యమైంది వాస్తవమే..**

మధ్యాహ్న భోజనం ఆలస్యం ఎందుకు అయింది, ఏ సమయానికి భోజనం అందించాలి, లేటు కావడానికి గల కారణాలను విద్యార్థులను పాఠశాల సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం గంటకు పైగా ఆలస్యమైన విషయం వాస్తవమేనని తహసీల్దార్ సైదులు మీడియాకు తెలిపారు. అందుకు కారణాలు వంట నిర్వాహకురాలు ఆలస్యంగా రావడం వలనే ఆలస్యమైందని కుంటి సాకులు చెప్పే ప్రయత్నం చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోసారి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం సకాలంలో అందించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

## నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా మారుస్తా

**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పీఎం శ్రీ పథకంలో ఉత్తమ పాఠశాలల ఎన్నిక కాబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆధ్యాపకుల పాత్ర కృషి ఎంతో ఉంటుందని అన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తనకు ఘన స్వాగతం పలికే సందర్భం చూస్తే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని వారిని అభినందించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని కోరారు. పాఠశాలల బలోపేతంతో పాటు ఆధ్యాపకుల కొరత ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ బాబు,ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణతో పాటు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు సెల్యూట్ చేస్తున్న విద్యార్థులు

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయని, ఎవరు కూడా అధైర్య పడవద్దన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్‌కు సంబంధించిన అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, గత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇండ్ల పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్, మండల్ అధ్యక్షులు, నాయకులు తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## జిల్లా కలెక్టర్ మాతృమూర్తికి నివాళులు

**-మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్‌రెడ్డి**

**ఊర్కొండ, జూలై 29 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి శాంతమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్‌రెడ్డి మంగళవారం కలెక్టర్ స్వగ్రామం వరంగల్ జిల్లా సూరారం గ్రామానికి వెళ్లి కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను పరామర్శించి కలెక్టర్ మాతృమూర్తి శాంతమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, యువజన విభాగం మండల మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, వహీద్ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పైప్‌లైన్ లీకేజీలు.. పట్టించుకోండి

**పెబ్బేరు,జూలై 29 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణం నుంచి పలు గ్రామాలకు సరఫరా అవుతున్న మిషన్ భగీరథ పైప్లైన్ పెబ్బేర్ పట్టణములో చాలా చోట్ల పైప్‌లైన్ లీకేజీలు అవుతున్నాయని అధికారులు సరిగ్గా పట్టించుకోక నీళ్లు సరిగా రాక, మీరు కలుషితమై ప్రజలు పడే ఆవేదన అధికారులకు పట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని బ్రహ్మంగారి గుడి ముందు పైప్ లైన్ లీకేజీ అవుతు న్న అధికారులు చూసి చూడనట్టు ఉన్నారని అదేవిధంగా బ్రహ్మంగారి గుడి వెనకాల రోడ్డులో గత 15 రోజులుగా లీకేజీ అవుతున్న పట్టించు కోవడంలేదని ఈ లీకేజీల వల్ల నీరు కలుషితం అయి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని పట్టణవాసులు, పలు గ్రామాల ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి వెంటనే అధికారులు పెబ్బేర్ పట్టణంలో ఉన్న లీకేజీలను త్వరగా పరిష్కరించాలని కాలనీవాసులు తెలియజేశారు.

**ఏఈ మహేశ్వరి వివరణ :** పెబ్బేరు మండల మిషన్ భగీరత ఏఈ మహేశ్వరుని వార్తా ప్రతినిధి చరవాణి ద్వారా సంప్రదించగా పట్టణంలో ఉన్న లీకేజీల గురించి వివరించగా పట్టణంలో లీకేజీల అవుతున్న మాట నిజమేనని త్వరగా లీకేజీలన్నిటికీ మరమ్మత్తులు అయ్యేవిధంగా మనుషులను పెట్టి చేపిస్తానని తెలియజేశారు. లీకేజీలు అన్ని చేయించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానని తెలియజేశారు.



లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పైప్లైన్

## ల్యాప్ ట్యాప్ అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

**జడ్చర్ల, జూలై 29 ప్రభాతవార్త :** పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో నారా యణపేట నుండి హైదరాబాద్ వెళ్ళే బస్సులో ప్రయాణిస్తున్న ప్రజ్వేల్ శాస్త్రి అనే ప్రయాణికుడు తన విలువైన బ్యాగును బస్సులో మరిచి పోయి జడ్చర్ల కొత్త బస్టాండ్‌లో దిగి పోయాడు. ఆ బ్యాగులో ల్యాప్‌ట్యాప్, వస్తువులు ఉన్నవి.బస్సు శంషాబాద్ వెళ్ళినాక ప్యాసింజర్‌కు బ్యాగు గుర్తుకు వచ్చి జడ్చర్లకు చెందిన ఆర్టీసీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన అధికారులు బస్ కండక్టర్, డ్రైవర్‌తో మాట్లాడి తిరిగి తెప్పించారు.ప్రయాణికుడికి అందజేశారు. కార్యక్రమంలో డ్యూటీలో ఉన్న స్టేషన్ మేనేజర్ రవీంద్రనాథ్, ఏడిసి కండక్టర్ యాదగిరి, ట్రాఫిక్ గార్డ్స్ వెంకటయ్య, శివరాముడు, సెక్యూరిటీ గార్డు ఎల్.నర్సింహులు ఉన్నారు.



ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఆర్టీసి సిబ్బంది

## కుక్కల దాడిలో 7 గొర్రెల మృతి

**బాధితులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రూ.20 వేల ఆర్థికసాయం**

**జడ్చర్ల, మిడ్జిల్, జూలై 29 ప్రభాతవార్త:** మిడ్జిల్ మండలంలోని బైరంపల్లి గ్రామంలో కుక్కల దాడిలో 7 గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు బైరంపల్లి రమేష్, గొడుగు జంగయ్య తదితర నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ విషయమై వెంటనే స్పందన జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి బాధిత రైతు పల్లె బీరయ్యకు వెంటనే రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యేకు బాధితులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బీరయ్య, వెంకటయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, రాజు, మల్లయ్య, భూపాల్, విజయ్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# విద్యారంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**పి.యం జిల్లా పరిషత్‌కు ఎంపికైన ఉన్నత పాఠశాల.. శిలాఫలకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**మల్దకల్ జూలై 29, ప్రభాత్ వార్త:** మల్దకల్ మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పీఎం జిల్లా పరిషత్ ఎంపిక కావడంతో సందర్భంగా నూతన శిలాఫలం కి ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కి మండల ఎం.ఈ.ఓ ప్రధానోపాధ్యాయులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో విద్య లేక విద్యార్థులు చదువుకోలేక ఎన్నో ఇబ్బందులను కానీ ఇప్పుడిప్పుడే విద్యా రంగంలో అభివృద్ధి చెందుతుంది. ప్రతి ఒక్కరు చదువుకోవడం జరుగుతుంది, ఇందులో భాగంగా ప్రధానమంత్రి యోజన పథకంలో పీఎం పాఠశాల ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని చదువుకోవడం వల్ల మనకు జ్ఞానం పెరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి అవకాశం ఉంటుంది. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని చదివించడం వల్ల భవిష్యత్తులో వారు భవిష్యత్తులో స్థాయికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం విద్యార్థిని విద్యార్థులకు గద్వాల ప్రాంతంలో మండలాలలో కాలేజీలు డిగ్రీ కాలేజీలు, గద్వాల జిల్లా కేంద్రంలో నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ పాలిటెక్నిక్ కాలేజీ ఐటిఐ కాలేజీ ఒకేషనల్ కోర్స్ కాలేజీలను తీసుకురావడం జరిగింది. ఈ ప్రభుత్వాలు వచ్చిన విద్యారంగం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది.

కాబట్టి ఆ ప్రాంతంలోని విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండా గద్వాల లోనే అన్ని రకాల అన్ని సంబంధించిన విద్యకు సంబంధించిన ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరు చదువుకోవాలని కోరారు. మంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్ణయించుకుని ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలి మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మీ పాఠశాలకు గద్వాల్ నియోజకవర్గానికి భవిష్యత్తులో మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సీతారాం రెడ్డి, సత్య రెడ్డి, చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, ఉపాధ్యాయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## వనపర్తి క్రీడలకు పుట్టినిల్లు

**జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీధర్ , డివైఎస్ఓ సుధీర్ కుమార్ రెడ్డి**

**వనపర్తి, జూలై 29 ప్రభాతవార్త :** వనపర్తి క్రీడలకు పుట్టినిల్లు అని జిల్లా అథ్లెటిక్ అధ్యక్షుడు వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో వనపర్తి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ సుధీర్ రెడ్డి ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాస్థాయి అథ్లెట్స్ ఎంపిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి మొదటి నుంచి కూడా క్రీడలకు పుట్టినిల్లు అని ఆనాటి నారాయణదాసు పిడి శిక్షణలో అనేకమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో క్రీడలకు ప్రాతినిధ్యం వహించి వనపర్తికి గొప్ప కీర్తి ప్రతిష్ఠలు తెచ్చి పెట్టారని ఈ గొప్పతనం నారాయణదాసుకు చెందుతుందని కొనియాడారు. అదే పరంపర కొనసాగాలని క్రీడలకు సంబంధించిన ఎలాంటి అవసరాలు సౌకర్యాలను సమకూర్చడంలో మా సహాయ సహకారాలు ఉంటాయని వారన్నారు. వెనకబడ్డ వనపర్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుల దేహదారుఢ్యాన్ని సాధించడంలో తల్లిదండ్రులు పిల్లలకు క్రీడాకారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని అప్పుడే వారు క్రీడల్లో రాణిస్తారని సూచించారు. అనంతరం జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మీ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఆగస్టు మాసంలో 3,4 తేదీలలో హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ కొరకు వనపర్తి జిల్లా సెలక్షన్‌ను ఈరోజు స్థానిక డా. బాలకృష్ణయ్య స్టేడియంలో జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ సెలక్షన్స్ను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క సెలక్షన్స్ యు/14 , యు/16, యు/18 మెన్ అండ్ ఉమెన్ ఈ గ్రూప్ లలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్స్ నందు జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 300 మంది అథ్లెటిక్స్ పాలు ఇవ్వడం జరిగిందని ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారుడు పాల్గొనడం సంతోషదాయకమని క్రీడాకారులను వారి తల్లిదండ్రులను జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుధీర్ కుమార్ రెడ్డి, మోహన్‌లాల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్ పీడీలు మంజుల, రాధిక, సునీత, యువరాజు, బసవరాజు, మహేష్, శ్రావణ్, దామోదర్ స్వామి, రాజశేఖర్, నరేష్, రాజప్ప, నవీన్, తిరుపతి, జబ్బార్, అనిత తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికను ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ సుధీర్ రెడ్డి

## నేడు ఆత్మకూర్‌కు రాష్ట్ర మంత్రి మందకృష్ణ మాదిగ రాక

**ఆత్మకూర్ జూలై 29, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి బుధవారం రోజు రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆత్మకూర్ పట్టణానికి వస్తున్నట్లుగా ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు జానకిరాములు గాలి పంపు శ్రీనివాసులు తదితరులు విలేకరులకు తెలిపారు. బుధవారం రోజు ఆత్మకూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా పట్టణానికి చెందిన రహమతుల్లా ప్రమాణ స్వీకారానికి హాజరుకావడమే కాకుండా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బాబు జగ్జీవన్రామ్ విగ్రహావిష్కరణకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో ఉమ్మడి ఆత్మకూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రేపు ఉప్పునుంతలకు ఎమ్మెల్యే రాక

**ఉప్పునుంతల, జూలై 29 ప్రభాతవార్త :** రేపు గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతలకు టిపిసిసి ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ రానున్నట్లు తహసీల్దార్ ప్రమీల,ఉప తహసీల్దార్ పరుష్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. రేపు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కొత్త యశోద ఫంక్షన్ హాలులో పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రేషన్ కార్డులు మంజూరైన 456 మంది లబ్ధిదారులు, 1136 రేషన్ కార్డులో కొత్తగా చేర్చిన లబ్ధిదారులు సకాలంలో వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు

**ఆత్మకూర్ జూలై 29, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసి రైతులు అధిక లాభాలు వడిస్తున్నారని జిల్లా ఉద్యానవన అధికారి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ చేస్తున్న పిఎసిఎస్ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి రాయల్ ఫామ్ పంట సాగును సందర్శించి పరిశీలించారు. అంతకు ముందుగా ఆరేపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆల్పా పంటలకు అధిక ప్రోత్సాహాన్ని అందిస్తూ సబ్సిడీలు రైతులకు నేరుగా అందజేస్తుందని తద్వారా ఆయిల్ ఫాం పంట ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వరి పైరు పండిస్తున్న రైతులు ఎకరాకు పెట్టే పెట్టుబడి ఆయిల్ ఫామ్ పంటలకు దాదాపు నాలుగు ఎకరాలకు సమానంగా ఉంటుందని అంతేకాకుండా భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ పంటలకు అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఆసరా చేసుకుని ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతుల పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వచ్చిన నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఆయిల్ ఫామ్ పంట దిగుబడి పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తారని ఆయన సూచించారు. అనంతరం ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అమరచింత ఆత్మకూరు మండలాలలో కొనసాగుతున్న ఆయిల్ ఫామ్ పంటల కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు అధికారులు ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి పలు సలహాలు సూచనలు ఇస్తున్న విషయాన్ని రైతులు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేవలం నాలుగు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ పంటను సాగుచేసిన పక్షంలో దాదాపు 20 సంవత్సరాలకు పైబడి కోతలు కోసుకోవచ్చని తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందుతూ రైతులు ఆర్థికంగా బలపడతారని విషయాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రైతు పిఎసిఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కి సంబంధించిన అధికారులు ఏఈఓ సంతోష్ తదితరులతో పాటుగా పలువురు రైతులు పాల్గొన్నారు.



ఆరేపల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానవన అధికారి విజయభాస్కర్ రెడ్డి

## వైభవంగా నాగుల పంచమి

**జనసంద్రమైన ఆలయాలు**



పుట్టలో పాలు వస్తున్న భక్తులు

**పెబ్బేరు, జూలై 29 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో శ్రావణ మాసంలో వచ్చే నాగుల చవితి వేడుకను మంగళవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వీరంపేట ఆంజనేయస్వామి, నాగులకుంటలో, మిట్ట ఆంజనేయస్వామి మీ ఆలయాలలో శ్రావణమాస శుద్ధ పంచమి (గరుడ పంచమి,నాగుల పంచమి) పర్వదినం సందర్భంగా పెబ్బేరు పుర పట్టణంలో స్వయంభూ వెలసిన శ్రీ మిట్ట భక్తాంజనేయ దేవస్థానంలో కొలువైన నాగదేవతమూర్తి యొక్క వల్మీకంకు (నాగుల పుట్ట) నేడు భక్తులు విశేష పూజలు నిర్వహించారు. స్వయంభూగా వెలిసిన పుట్ట అయినందువల్ల నేడు మహిళా భక్తులు విశేషంగా అమ్మవారికి పాలు పోసి విశేషమైన పూజలు నిర్వహించారు. పాలు పోసి కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. నాగుల చవితి ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని పలు ఆలయాలలో పూజారులు భక్తులను దీవించారు.

## పీఎంశ్రీ పథకం వనరుల్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ - తాటికొండలో పీఎంశ్రీ పథకాన్ని ప్రారంభించిన డీఈఓ**

**భూత్పూర్,జూలై 29,ప్రభాతవార్త :** దేశ ప్రధాని మోదీ విద్యా వ్యవస్థలో సమూల మార్పునకు పాఠశాలల్లో కొత్తగా ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథక వనరుల్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు.మంగళవారం భూత్పూర్ మండలం తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ పథకాన్ని మండల విద్యాధికారిణి ఉషారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పీఎంశ్రీ పథకాన్ని దేశరాజధాని ఢిల్లీలో ప్రధాని సమక్షంలో కేంద్ర మంత్రి ధరేంద్ర దేశానికి అంకితం చేశారన్నారు.పథకం నిర్దేశించిన లక్ష్యాలను ఉపాధ్యాయులు,విద్యార్థులు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ పథకాన్ని తాటికొండలో ప్రారంభిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని,ఈ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చాలని డీఈఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యావిధానం కొనసాగుతుందన్నారు.అనంతరం డీఈఓ పాఠశాలలోని కిచెన్‌గార్డెన్,కిచెన్ షెడ్,క్రీడా ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి ఇక్కడి ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి ఉషారాణితో పాటు సమగ్ర శిక్ష పీఎంఓ,తాటికొండ హెచ్‌ఎం బైకాని బాలు యాదవ్,ఈడబ్లుఐడీసీ ఏఈ వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




తాటికొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఎంశ్రీ పథకాన్ని ప్రారంభిస్తున్న డీఈఓ ప్రవీణ్‌కుమార్,ఎంఈఓ ఉషారాణి

## గురుకుల పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్

**బిజినేపల్లి,జూలై 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ , బైపీసీ గ్రూపులో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సుమతి తెలిపారు. పదవ తరగతి మెరిట్ ప్రకారం అడ్మిషన్ ఇవ్వనున్నట్లు వివరించారు. విద్యార్థులు ఈనెల 31వ తేదీన ఉదయం 9 గంటల నుండి 1:00 గంట వరకు బిజినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు పేరు నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో స్పాట్ అడ్మిషన్లు పొందాలని సూచించారు.

## బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ఉప్పునుంతల, జూలై 29 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమం (ఆర్‌బిఎస్ కె) లో భాగంగా డా. మంగ, డా. మహేశ్వర్, ఫార్మాసిస్టు రాజు, ఏఎన్ఎం రేణమ్మలు బాలల ప్రాథమిక పాఠశాల సందర్శించి విద్యార్థులకు వైద్య పరిసర నిర్వహించారు. అనంతరం ఉచితంగా మండలం పంపిణీ చేశారు. సందర్భంగా వారు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి పాలు, పండ్లు, గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలు, మాంసం, చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలని ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పలు సూచనలు, సలహాలు అందించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. నిత్యం ఆటలు ఆడాలని తద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు చదువులో రాణిస్తారని సూచించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేసిన ఆర్‌బిఎస్‌కె కార్యక్రమంలో వైద్య సేవలు అందించిన వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

**బాలానగర్,జూలై29 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డ సంఘటన బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో మంగళవారం ఉదయం జరిగింది. స్థానికుల వివరాల మేరకు, వనపర్తి జిల్లా ఆత్మకూరుకు చెందిన నందిని, వినోద్ రెడ్డి హైదరాబాదు నుండి ఆత్మకూర్ వెళ్తుండగా పెద్దాయపల్లి చౌరస్తా వద్ద ఆగి ఉన్న డీసీఎంను వెనుక నుంచి కారు వేగంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ ద్వారా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై లెనిన్ వివరణ కోరగా బాధితులు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు.

## లింగ నిర్ధారణ పరిక్షలు చేసిన సహకరించిన చర్యలు

◆ బాలిక శిశువులను రక్షించే కార్యక్రమాలు చేయాలి

◆ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కే జయచంద్ర మోహన్



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే జయచంద్ర మోహన్

**నారాయణపేట ప్రతినిధి, జూలై29 ప్రభాత వార్త :** జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయంలో మంగళవార పిసి పిఎన్డిటి చట్టం అమలులో భాగంగా జిల్లా సలహా సంఘం సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కే జయచంద్ర మోహన్ అధ్యక్షత వహించగా సమావేశంలో ప్రధానంగా క్రింది అంశాలపై చర్చించబడింది. బాలికా శిశువులను రక్షించాలి అనే దిశగా ప్రజల్లో అవగాహన పెంచడం కోసం క్షేత్ర స్థాయిలో బాలిక శిశువులను రక్షించే కార్యక్రమాలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగి నది. గర్భసంపర్కాల నియంత్రణ, అవసరంలేని గర్భసంచారణ (అబార్షన్) నివారణ గర్భసంచారణ లు పిల్లల వైద్య నిపుణుల అభిప్రాయం ఆధారంగా మాత్రమే జరగాలన్న నిబంధనను ప్రతి హాస్పి టల్స్ కఠినంగా పాటించాలని తీర్మానించడం అయినది. లింగ నిర్ధారణ పరిక్షలు ఎవరైనా చేసిన మరియు సహకరించిన వారికీ పిసిపి ఎన్డిటి ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడునని చర్చించడం జరిగినది. బీదవారి మధ్య పిసిపి ఎన్డిటి చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాల అమలు చేయాలని చట్ట అమలును మరింత బలోపేతం చేయడం కోసం సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించబడింది. ఈ సమావేశంలో చర్చించడమైనది. ఈ సమావేశంలో జిల్లా స్థాయి ఆరోగ్య శాఖ అధికారులు, డా. శైలజ, డివైడిఎంహెచ్ఓ అమిత గైనకాలజిస్ట్, డా. మహేంద్ర వర్మ, పీడియాట్రిక్స్, శ్రీనివాస్ ఇంచార్జి డెమో, నర్సిములుమహిళా శిశుసంక్షేమశాఖ ప్రతినిధులు, క్రాంతి సఖి సెంటర్ కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

## బాలెట్ పేపర్లు ముద్రించుటకు టెండర్ ఆహ్వానం

**నారాయణపేట ప్రతినిధి, జూలై 28 ప్రభాతవార్త:** జిల్లాలోని (13) మండల ప్రజా పరిషత్ ల యందు 2వ సాధారణ యం.పి.టి.సి/ జెడ్.పి.టి.సి ఎన్నికలు 2025 కు సంబంధించి 1) బాలెట్ పేపర్లు ముద్రించుటకు 2) స్టేషనరీ సరఫరా కొరకు అనెక్సరీ 3 లో ఉన్న సామాగ్రి గతములో ఇట్టి పనిని చేపట్టిన అనుభవము కలిగిన అర్హులైన ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్రెస్ యజమానులు స్టేషనరీ దుకాణ దారుల యజమానుల నుండి సీల్డ్ కవర్ టెండర్లు ఆహ్వానించనైనదనీ జడ్పీ సీఈవో తెలిపారు.దానికి సంబంధించిన టెండరు దరఖాస్తు ఫారాలు విడివిడిగా నేడు మధ్యాహ్నం 2 గం.ల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, నారాయణ పేట నందు లభించును సీల్డ్ కవర్ టెండర్ దాఖలుకు చివరి తేదీ వచ్చేనెల 2 రోజు సాయంత్రం 5 గం.ల వరకు మాత్రమే. సీల్డ్‌కవర్ టెండర్ బాక్స్ ఆగస్టు 4న సాయంత్రం 4గం.లకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నారాయణ పేట చాంబర్ నందు తెరువబడునని కావున సీల్డ్ కవర్ టెండర్ దాఖలు చేసిన వారు హాజరు కావలెనని తెలిపారు.అదనపు సమాచారము కొరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, నారాయణ పేట, పనివేళలలో సంప్రదించాలని కోరారు.

## అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**బిజినేపల్లి, జూలై29 ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య సిబ్బంది వర్షాకాలంలో ప్రబలే అంటువ్యాధుల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె.వి స్వరాజ్యలక్ష్మి సూచించారు.పాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అంటు వ్యాధుల నివారణ పై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను, ఈ సీజన్లో ఏ సమస్యలతో వస్తున్నారని అడిగారు. తదనంతరం హాజరు పట్టికను, గర్భవతుల పరీక్షల, మందుల నిలువ, ల్యాబ్లో నిర్వహించే పరీక్షల రికార్డులను తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు. మందుల నిల్వ గదిని, ల్యాబ్‌ను తనిఖీ చేశారు. గ్రామాలలో క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి పాఠశాలల్లో, స్వయం సహాయక బృందాల సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారికి సూచించారు. జ్వరం కేసులుఎక్కువగా నమోదైన గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.పంచాయతీ సెక్రెటరీ సహకారంతో దోమల పెరుగుదలను అరికట్టాలని,గ్రామాలలో నీరునిలవకుండా చేయాలని, అవసరమైన చోట ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు.దోమలు పెరగకుండా ప్రతి శుక్రవారం డ్రై డే(పొడి దినం) నిర్వహించాలని, గ్రామాలలో ఇతర శాఖల సహకారం తీసుకోవాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ రవికుమార్, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, డిపిఓ రేనయ్య, ఎంపిహెచ్ఇఓ రాజేష్, హెడ్ నర్స్ ఎల్సి దాయా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు చెక్కులు పంపిణీ

**ఊట్కూర్, జూలై 29 ప్రభాతవార్త :** నారాయణ పేట కొడుగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన, ఊట్కూర్ మండలం పెద్ద పోర్ల, గ్రామ రైతులకు ఆర్డీవో రాంచంద్రరావ్, ఊట్కూర్ మండల తహశీల్దార్ చింత రవికుమార్ చేతుల మీదుగా రైతులకు నష్ట పరిహారంగా చెక్కులను పంపిణీ చేశారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

◆ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ

**నారాయణపేట టౌన్, జూలై 29 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని న్యాయమైన పరిహారం అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం భూసేకరణ చేస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం రైతులతో బలవంతంగా ప్రలోభాలకు గురిచేస్తూ మాయ మాటలు చెప్పి భూసేకరణ చేయవద్దన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలన్నారు.నారాయణపేట జిల్లాప్రగతి బాట పలుఅభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ బహిరంగ సభలో స్వయాన రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన పరిహారం అందడం లేదన్నారు.గత 14 రోజులుగా భూ నిర్వాసిత రైతులు న్యాయమైన పరిహారం కోసం ఆందోళన చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. భూ నిర్వాసితులకు న్యాయంజరిగే వరకూ ఉద్యమిస్తామని తెలిపారు. అంతకుముందు పేరపళ్ళ గ్రామాన్ని సందర్శించి భూమి కోల్పోతున్న రైతులతో సమావేశమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంనాయకులు దాసరిచెన్నయ్యనాగరాజు, సంతోష్, వెంకటేష్, నరసింహ,వెంకటయ్య, హన్మంతు,ఆశప్ప, రాములు, రైతులు ఉన్నారు.

## అటవీ సంరక్షణ, పులుల రక్షణలో ఎండి ఖాదర్ బాషాకు ప్రత్యేక అవార్డు ప్రదానం

**లింగాల, జూలై 29 ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ అటవీశాఖ కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ చేతుల మీదుగా నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని లింగాల మండలంలో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ బీట్ అధికారి ఎండి.ఖాదర్ బాషకు అటవీ సంరక్షణ,పులుల సంరక్షణలో ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రత్యేక అవార్డు ప్రదానం చేశారు. మంగళవారం గ్లోబల్ టైగర్స్ డే2025 సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. అటవీ సంరక్షణ,పులుల రక్షణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం వల్ల ఉత్తమ సేవలు గుర్తించి ప్రత్యేక అవార్డు ప్రదానం చేయడం సంతోషకరం అని తెలిపారు. ఉత్తమ సేవలకు ప్రత్యేక అవార్డు ప్రదానం చేయడంతో ఫారెస్ట్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## లింగాల బాలుర గురుకులంలో 31న స్పాట్ కౌన్సిలింగ్

**లింగాల, జూలై 29 ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ ప్రవేశాలకు విద్యార్థుల నుండి ఈ నెల 31 న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీలో ప్రవేశాలకు విద్యార్థులు జులై31 ఉదయం 9గంటల నుండి మధ్యాహ్న ఒంటిగంట వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి మెరిట్ మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని తెలిపారు. పదవ తరగతిలో 70 శాతం మార్కులు పైన వచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. విద్యార్థులు మూడు జిరాక్స్ సెట్లు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకోని రావాలని కోరారు.

## విద్యాశాఖ సౌజన్యంతో విద్యా కదంబం ఆడియో పాట ఆవిష్కరణ

**ధన్వాడ, జూలై 29 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్, వైఓసి కార్యక్రమాల అమలు తీరు గురించి కర్ని జిహెచ్ఎం బాదేపల్లి వెంకటయ్య గౌడ్ రచించిన విద్యా కదంబం పాటను ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నరసింహచారి ఈ పాటకి సంగీతం సమకూర్చడం జరిగింది. నారాయణపేట జిల్లా కలెక్టరేట్లో సిక్తా పట్నాయక్ కలెక్టర్ చేతుల మీదుగా ఆడియో పాటను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజు, ఏఎంఓ విద్యాసాగర్, ఎస్ఓ నాగార్జున రెడ్డి, సీఎంవో రాజేంద్రకుమార్, సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎండిఎం ఇంచార్జ్ యాదయ్య శెట్టి, ఎఫ్ఎల్ఎన్, వైఓసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

■ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు: దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

■ ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**వనపర్తి, జూలై29 ప్రభాతవార్త:** ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులు కల నేటికి నెరవేరిందని దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మున్సిపాలిటీలోని బిపిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో కొత్తకోట మండలానికి సంబంధించిన కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మిమి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేక లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం రావాలంటే ఖచ్చితంగా రేషన్ కార్డు ఉండాల్సిందే అని, అర్హత ఉండి రేషన్ కార్డు లేనందువల్ల నష్టపోయారని గుర్తు చేశారు. గత పాలకులు వాళ్లకు లాభం ఉన్న పనులు మాత్రమే చేశారని ప్రజలకు లాభం చేకూర్చే ఏ ఒక్క పని చేయలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజల వద్దకే అధికారులు వెళ్లి ప్రజల అవసరాలు తీర్చడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహించి అధికారులు గ్రామాలకు వెళ్లి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భూ సమస్యలు పరిష్కరించారని చెప్పారు.కొత్తకోట మండలంలో 1018 కొత్త రేషన్ కార్డులు, అదేవిధంగా పాత రేషన్ కార్డులు ఉండి అదనంగా భార్య పిల్లల పేర్లు చేర్చిన కార్డులు 3322 వెరసి 4340 కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఇందులో 6443 మంది లబ్ధిదారులు నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం లబ్ది పొందనున్నట్లు తెలిపారు.రేషన్ కార్డులో జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుతుందని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు.ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు మంజూరు చేసి ఒక్కోఇంటికి రూ.5.00లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగు తుందని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం మహిళలకు సహకారం అందిస్తుందన్నారు.

***జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ..*** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిం దని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల తో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారు బియ్యం తీసుకోవడానికి రేషన్ షాపుకు కార్డు తీసుకోపోకుండానే కేవలం కార్డు యజమాని వెలిముద్ర వేస్తే బియ్యం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారులు కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్‌సైదయ్య,మదనపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శానిటేషన్ నిర్వహించాలి

◆ మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి

◆ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

◆ వార్డెన్లు విధిగా హాస్టల్‌లోనే నివాసం ఉండాలి

◆ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, జూలై29 ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నాయని, వసతి గృహాల్లో పాఠశాల ఆవరణంలో విధిగా శానిటేషన్ నిర్వహించి విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ, విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ గురుకులాల, కేజీబీవీ నిర్వహణపై అదనపు కలెక్టర్ అమరేందర్, డీఈఓ రమేష్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా అధికారులు సంబంధిత వసతి గృహాల వార్డెన్‌లు, గురుకులాల ప్రిన్సిపాల్స్‌లతో మంగళవారం అంబేద్కర్ భవన్‌లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ గురుకులాలో పారిశుధ్య నిర్వహణ, విద్యార్థులకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. పారిశుధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియగా ఉండాలని, వర్షాకాలం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈగలు, దోమలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వసతి గృహాల్లోని పరిసరాల్లో ఎక్కడ నీరు నిల్వఉండకుండా చర్యలు తీసుకోవాలని,పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని పేర్కొన్నారు.గురుకులాల్లో,వసతి గృహాల్లో ఎక్కడ డార్క్ ఏరియా ఉండవద్దని, ప్రతిచోట లైట్ ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. తాగు నీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. వసతి గృహాల పరిసరాలలో ఎక్కడైనా పాములు, తేళ్ల ఉండకుండా పరిశీలించాలని, ఒకవేళ ఎక్కడైనాగుర్తిస్తే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రస్తుతం వైరల్ జ్వరాల వ్యాప్తి అధికంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏఎన్ఎంల ద్వారా విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన మందులు అందుబాటులో పెట్టాలని, వైరల్ జ్వరాలు లక్షణం గల పిల్లలకు వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు, బాత్‌రూం వినియోగించిన తర్వాత చేతులను విద్యార్థులు తప్పనిసరిగా శుభ్రం చేసుకునేలా చూడాలని సూచించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో స్టాఫ్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా వార్డెన్స్ చూడాలని, విద్యార్థులకు అందించేఆహారం వేడిగా ఎప్పటికప్పుడు తయారు చేసి అందించాలని, నిల్వ ఉంచిన భోజనం పెట్టవద్దని ఆయనఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని,ప్రిన్సిపాల్స్, వసతి గృహాల వార్డెన్‌లు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రిన్సిపల్‌లు, వార్డెన్స్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

**బిజినేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యతతో కూడిన మెనూ భోజనం తప్పక అందేలా చూడాలని తహసిల్దార్ మునీరుద్దీన్ సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శానిటేషన్, వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,భోజన సౌకర్యం తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థుల కు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బియాన్ని పరిశీలించి, బియ్యం, ఇతర సరఫరా స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. వండే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని,తాజా కూరగాయలనే వినియోగించాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున విద్యార్థులకు విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యాలయంలో వంట మనిషి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తహసిల్దార్‌కు వివరించారు.తహసిల్దార్ వెంట ఎమ్ఆర్ఐ బాలరాజ్, పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## గురుకుల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**ఇటిక్యాల, జూలై29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.రాధిక వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గురుకుల పాఠశాలలో 445 మంది విద్యార్థులకు గాను 111 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. దగ్గు, పడిశం, తలనొప్పి, అలర్జీ 10 మంది జ్వరము ఉన్న విద్యార్థులను కూడా పరీక్షించారు. ఈ సందర్భంగా డా. రాధిక విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య విద్యను, హ్యాండ్‌వాష్‌పై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.విద్యార్థులకు ఏమైనా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినచో వెంటనే ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్. హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్. హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు. ఏఎన్ఎంలో ఎలిజబెత్, విశ్వనాథమ్మ, ఆశా కార్యకర్తలు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డా. రాధిక



పాఠశాలను సందర్శించిన డీఈఓ ప్రవీణ్ కుమార్

## తాటికొండ పాఠశాలను సందర్శించిన డీఈఓ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 29 ప్రభాతవార్త:** జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ జడ్పీహెచ్ఎస్ తాటికొండ పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాటికొండ విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పీఎంశ్రీ పీఎం స్కూళ్లు ఫర్ రైజింగ్ ఇండియా పథకం ద్వారా అందుబాటులోకి తెచ్చిన వనరులను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకొని, మంచి పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేదిశగా కృషి చేయాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్, కిచెన్ షెడ్, అటల్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించి అక్కడి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీఎంశ్రీ దేశానికి అంకిత కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ఆధ్వర్యంలో ప్రారంభించబడగా, జెడ్పీహెచ్ఎస్ తాటికొండలో డీఈఓ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ఫ్లాగ్ ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.పాఠశాలలో మిగిలిన పనులు త్వరలోనే పూర్తి అవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎంఓ బాలుయాదవ్ బైకాని,సమగ్ర శిక్ష ప్రధానోపాధ్యాయులు, జెడ్పీహెచ్ఎస్ తాటకొండ ఉషారాణి ఎంఈఓ, వెంకటేశ్, ఏఈ,పాఠశాల యొక్క ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పెంపు

**బిజినపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2026, 27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశము కొరకై ఎంపిక పరీక్షకు ఆన్‌లైన్లో దరఖాస్తు గడువు ఆగస్టు 13వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ పి. భాస్కర్ కుమార్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి (2025,26)ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్‌లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు నెల 13వ తేదీ చివరి తేదీ అని,ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి. భాస్కర్ కుమార్ తెలిపారు.

## ఇంటర్ మిగులు సీట్ల భర్తీకి ఆహ్వానం

**దామరగిద్ద, జూలై29 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 2025,26 సంవత్సరానికి గానుసీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యు చదవడానికి ఆసక్తిగల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి టి.స్వాతి తెలిపారు.

## భూ నిర్వాసితులకు అఖిలపక్ష నాయకులు మద్దతుగా నిలవాలి

**దామరగిద్ద, జూలై 29 ప్రభాతవార్త :** మక్తల్, నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతులపథకం కానుకుర్తి గ్రామ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో భూనిర్వసితులకు న్యాయం చేయుటకై మద్దతు గురించి అన్ని పార్టీ నాయకులకు వినతిపత్రం సమర్పించి మద్దతు తెలుపగలరని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్య క్షులు గడ్డమీది శ్రీనివాస్,కార్యదర్శి మొగలప్ప,సహకార దర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గట్టనోల నరసింహ, సహోపాధ్యక్షులు అశోక్, సురేష్‌కుమార్,కోశాధికారి దానప్ప, కమిటీ నాయకులు హనుమయ్యగౌడ్,పెరపల్ల వెంకటప్ప, బోవ్వోల్ల బోనప్ప, పూజారి అనిల్, ఆవులరాజు,శ్రీనివాస్,కొటనికి నర్సింహులు,రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో స్పాట్ అడ్మిషన్లు

**వెల్దండ, జూలై 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మిగిలిపోయిన సీట్లకు తక్షణ భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్వర్ణరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు గురుకుల పాఠశాల వద్ద విద్యార్థులను పేర్లు నమోదుచేసుకుని స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థులకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలని ఆమె సూచించారు. ఇట్టిఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఇటిక్యాల, జూలై 29 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర కళాశాలలో మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల ఐజ గురుకుల కళాశాలలో ఎంపీసీ, బైపిసి సీట్లను భర్తీ చేసేందుకు ఈనెల 31న కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లుప్రిన్సిపాల్ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్‌లో చేరేందుకుకౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు 10వతరగతి మెమో,టిసి, బోనఫైడ్, కులం, ఆదాయం ధ్రువ పత్రాలతోపాటు 3 ఫోటోలు వెంట తీసుకురావాలని 31న కళాశాలకుఉదయం 9 గం.లలోపు చేరుకోవాలని ప్రిన్సిపాల్ రామాంజనేయుడు తెలిపాడు.

## గొర్రెలు, మేకలకు టీకాలు

**వెల్దండ, జూలై 29 ప్రభాతవార్త:** పశువైద్య ఆధ్వర్యంలో మండలంలోని కోట్ర, రాచూరు గ్రామాలలో గొర్రెలకు, మేకలకు మంగళవారం నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను అందించారు. ఈ సందర్భంగా పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి మాట్లాడుతూ జీవాల రైతులు తప్పకుండా టీకాలు వేయించాలని, నీలి నాలుక మూతి వాపుల రోగం వలన జీవాలు అనారోగ్యం బారిన పడి వాపులు, సొల్లు, ఆకలి మందగించడం, జ్వరం కాలగిట్టల్లో వాపు వస్తుంద, ఈవిషయాన్ని మూగజీవాల రైతులు గమనించి వైద్యం అందించాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది నరసింహ, శ్రీను, గోపాల్‌మిత్రులు మొగులయ్య, బాలు, సాయిబాబా, ఫణిందర్‌రెడ్డి తో పాటు రైతులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో గరుడ పంచమి

**బిజినేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** గరుడ పంచమి సందర్భంగా వట్టెం శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గరుడ పంచమి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గరుడ వాహన సేవపై స్వామి వారి ఉత్సవమూర్తుల ఊరేగింపు ఆనేకాన్‌పల్లి,ఆనేకాన్ పల్లితండా ,కారుకొండ తండాలు, వెంకటాద్రి నగర్‌కాలనీ,నవోదయ స్కూల్‌లో వైభవంగా జరిగింది. భక్తులు, నవోదయ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తండా ప్రజలు మేళతాళాలతో,ఆట పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వెంకన్న గుట్టపై వెలిసిన స్వామి వారు తమ తండాలకు రావడం పట్ల తాండాల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## రుద్రారంలో టీబి నివారణ శిబిరం

**నవాబుపేట, జూలై29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ద్వారం ప్రాథమిక ఆరోగ్య ఉప ఉపకేంద్రంలో మంగళవారం క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని జిల్లా వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ క్షేవ్యాధి నివారణ అధికారి డా. మల్లికార్జున్ ఆదేశాల మేరకు ఇమ్యునైజేషన్ అధికారి డా.పద్మజ, స్థానిక మండల మెడికల్ ఆఫీసర్ డా. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో టీబీ నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో రెండువారాలకు మించి దగ్గు,జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కలిగినటువంటి వారు వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లయితే క్షయ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 126 మంది రోగులను పరీక్షించి ఎక్స్రేలు కూడా తీయడం జరిగింది. ఆర్‌బిఎస్,హెచ్ఐవి, ఎస్‌బిఐ పరీక్షలను కూడా చేయించారు. టీబీ వ్యాధి మందులు వాడనట్లయితే సంవత్సర కాలంలో 12నుంచి 15 మందికి వ్యాపింపజేసే అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో డా.శ్రీజ ఏంఎల్‌హెచ్‌పి డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ శ్రీశైలంబాలరాజు, రాజు పీడియాట్రిక్ కోఆర్డినేటర్, సూపర్‌వైజర్ జయశీల, టెక్నీషియన్ కృష్ణ స్వాతి, స్థానిక ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1న కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

**ఇటిక్యాల, జూలై 29 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 1న కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయ ఆవరణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు గోపాల్, ప్రభాకర్ శాస్త్రి, ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. అలాగే పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దుచేసి, ఓపీఎస్‌ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యో గవిరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ డిఇఓ , కొ త్తమండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృ తసర్వీసు రూల్స్ ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ప్రభాకర్, మోహన్, చిన్న నర్సిములు, చిరంజీవి నాయుడు,శ్రీధర్,కృపయ్య, సుభాన్, బీచుపల్లి, అర్థర్ తదితరులు పాల్గొన్నారు.

